## క్లుప్తంగా

### వర్షపు నీటిని ఒడిసిపట్టాలి



అవగాహన కల్పిస్తున్న కళాకారులు

సంగెం : వర్షపు నీరు సముద్రంలో కలిసి పోకుండా భూమిలో ఇంకిపోయేలా ఒడిసిపట్టాలని ఎన్‌వైకే వలంటీర్ గాలి భిక్షపతి అన్నారు. సోమవారం మండలంలోని తీగ రాజుపల్లిలో కళారంజని సందీప్ కళాబృందం తో కలిసి ఉపాధిహామీ కూలీలకు వర్షపు నీటిని ఎలా సంరక్షించుకోవాలి అనే అంశంపై అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరువుల్లో పూడిక తీయడం, పాం పాండ్స్, ఇంకుడు గుంతలు, చెక్ డ్యాం వంటి వాటి ద్వారా వర్షపు నీరు వృథాగా పోకుండా భూమిలో ఇంకేలా చేయడం వల్ల భూగర్భజల మట్టం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వలంటీర్లు వెల్దండ సురేష్, కళాకారులు సురేష్, రాజు, నాగరాజు, సాయి, కూలీలు పాల్గొన్నారు.

### ఇంకుడు గుంత నిర్మించుకోవాలి

దామెర : ప్రతి వర్షపు నీటి చుక్కనూ ఒడిసిప ట్టాలని సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గట్ల విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు. మండలంలోని కోగిల్వా యిలో ఇంకుడు గుంతల నిర్మాణం పనులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ భూ గర్భ జలాలు పెంపొందించేందుకు ఇంకుడు గుంత లు దోహదం చేస్తాయని సూచించారు. కార్యక్ర మంలో ఎంపీఓ నాగరాజు, ఉపసర్పంచ్ గోల్కొండ సాంబయ్య, పంచాయితీ కార్యదర్శి సరళ, గట్ల అజయ్ రెడ్డి, రాజేశ్వరి ఉన్నారు.

### బీఆర్‌ఎస్‌లో చేరిక

చెన్నారావుపేట : మండలంలోని చెరువు కొమ్ము తండాకు చెందిన కాంగ్రెస్ నాయకుడు భూక్యా కీర్య సోమవారం ఎమ్మెల్యే పెద్ది సుద ర్శన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోడ బద్దు నాయక్, గుగులోత్ లాలు నాయక్, బోడ అరు ణ్ కుమార్ ఉన్నారు.

### ఎస్సైని కలిసిన నాయకులు



నెక్కొండ : ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన షేక్ జానీపాషాను సోమవారం జిల్లా కోర్టు పీపీ షేక్ అబ్దుల్‌నబి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. నెక్కొండ మజీద్ కమిటీ అధ్యక్షుడు హమీద్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ రఫీ, మహ్మద్ అమీర్, మహ్మద్ మహ బూబ్, జాఫర్, సాధిక్, బషీర్, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

### కేటీఆర్ పర్యటనలో 'పిన్నా'

నర్సంపేట : ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీ ఆర్ అమెరికా పర్యటన కొనసాగుతుంది. ఈ పర్యటనలో భాగంగా మంత్రి కేటీఆర్‌కి ఎన్నారై బీఆర్‌ఎస్ నాయకుడు పిన్నా భాస్కర్ ఘన స్వాగతం పలికారు. మంత్రితో కలిసి ప్రయాణం, సమావేశాలకు హాజరవడం సం తోషంగా ఉందని పిన్నా భాస్కర్ తెలిపారు.

### సబ్సిడీపై జీలుగ విత్తనాలు

ఐనవోలు : ఐనవోలు, పంథిని గ్రామాల్లోని ఆగ్రోస్ సెంటర్లలో సబ్సిడీపై జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవ సాయ అధికారి అడప కవిత సోమవారం ప్రక టనలో తెలిపారు. 30 కిలోల జీలుగ బస్తా ధర సబ్సిడీ పోను రూ.843 రైతులు చెల్లించాల న్నారు. అదే విధంగా పట్టా పాసుబుక్, ఆధార్ కార్డు జిరాక్సులు అందించాలని సూచించారు. సాధారణంగా కిలో జీలుగ విత్తనం ధర రూ.80.25 ఉండగా 65శాతం సబ్సిడీ రూ.52.16లు తీసివేయగా రూ.28.09లకు లభిస్తున్నట్లు చెప్పారు. 30 కిలోల జీలుగ విత్త నాలు రెండు నుంచి రెండున్నర ఎకరాలకు సరిపోతుందని పేర్కొన్నారు.

### సమస్యల పరిష్కారానికి కృషి

దామెర : ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీపీ కాగితాల శంకర్ అన్నారు. పీహెచ్‌సీలో జన్ ఆరోగ్య సమితి సమావేశం సోమవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో మర మ్మతులు చేసేందుకు పలు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లా డుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేస్తూ ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేస్తుందని అన్నారు. సమావేశం లో తహసీల్దార్ ఎండీ. రియాజుద్దీన్, మండల వైద్యాధికారి ఉషారాణి, డాక్టర్ వనజ, సభ్యు లు ఎస్.భాగ్యలక్ష్మీ, రాణి, సర్పంచ్‌లు గురిజాల శ్రీరాంరెడ్డి, రాజేశ్వరి పాల్గొన్నారు.

### నియామకం

దామెర : ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్‌గా మండలంలోని పులుకుర్తి గ్రామానికి చెందిన జిల్లెల్ల మురళిని నియమించారు. ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా సమావేశంలో మురళిని ఏక గ్రీవంగా మండల ఇన్‌చార్జ్‌గా నియమిస్తూ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# మధురఫలం.. విషతుల్యం

- మామిడిపండు తి(కొ)నే ముందు అప్రమత్తత అవసరం
- రసాయనాలతో మగ్గుతున్న పండ్లు
- ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం



నల్లబెల్లి : ప్రస్తుతం మామిడి పండ్ల సీజన్ కొనసాగు తోంది. వేసవిలో వీటికి ఎక్కువగా డిమాండ్ ఉం టుంది. రోడ్లపై ఎక్కడ చూసిన అనేక రకాల మామిడి పండ్లు నోరూరిస్తుంటాయి. గతంలో పం డ్లను సహజంగా పండించి మార్కెట్‌కు తరలించే వారు. ప్రస్తుతం మార్కెట్‌కు తరలించే మామిడి కాయలను కృత్రిమంగా మాగబెడుతున్నారు. నిషేధిత కాల్షియం కార్బైడ్ ఇతర ప్రమాదకర రసా యనాలను వ్యాపారులు విరివిగా వినియోగిస్తు న్నారు. వీటి వినియోగంతో ఆరోగ్యంపై ప్రభావ ముంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

**కాల్షియం కార్బైడ్‌తో పండుతున్న మామిడి..**

తోటల నుంచి వ్యాపారులు గుత్తాగా మామిడి కాయ లను తీసుకొచ్చి నిషేధిత కాల్షియం కార్బైడ్ ఇతర ప్రమాదకర రసాయనాలను వాడుతూ మామిడి కాయలను మాగబెడుతున్నారు. నిషేధిత రసాయ నాలతో మాగపెట్టిన మామిడిపండ్ల వ్యాపారులపై కేసులు నమోదు చేయాల్సిన అధికారులు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వ్యాపారులపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



రసాయనాలతో మాగపెట్టిన మామిడిపండ్లు

### ఆరోగ్యంపై ప్రభావం



ప్రభుత్వ నిషేధిత రసాయ నాలతో మాగపెట్టిన మామిడిపండ్లు తినేవారి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం ఉంటుంది. గొంతు నొప్పి, అల్సర్, రక్తహీనత, కిడ్నీ, కాలేయం, క్యాన్సర్, నరాల వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. స్థానికంగా లభించే పం డ్లనే తినాలి. అనారోగ్యానికి గురైన వారు వైద్యులను సంప్రదించాలి.

-శశి కుమార్, వైద్యాధికారి, మేడపల్లి

## జీవవైవిధ్య పరిరక్షణ అందరి బాధ్యత

నర్సంపేట : సమాజంలోని ప్రతి ఒక్కరూ జీవ వైవిధ్యాన్ని కాపాడాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గుం టి రజనికిషన్ అన్నారు. ఈ మేరకు అంతర్జాతీయ జీవ వైవిధ్య పరిరక్షణ దినోత్సవం సందర్భంగా బయోవర్సిటీ కమిటీ, నర్సంపేటలోని స్వచ్ఛంద సంస్థల సమాఖ్యల ఆధ్వర్యంలో జీవ వైవిధ్య పరిర క్షణ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహిం చారు. అనంతరం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఛాయ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి కోట డేవిడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం లో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో గిరగాని సుదర్శన్‌గౌడ్, బెజ్జంకి ప్రభాకర్, ఎర్రబోయిన రాజశేఖర్, ఉషాఉదయ్‌సింగ్, గోగుల సృజనారెడ్డి, మరపల్లి అశోక్, మంద ప్రసాద్ పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న బాధ్యులు

## బాధిత కుటుంబాలకు పరామర్శ



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట : నర్సంపేటకు చెందిన మహాదేవుని భద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి భద్రయ్య చిత్రప టం వద్ద నివాళులర్పించి బాధితులను పరామర్శిం చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కిషన్, బండి రమేష్ పాల్గొన్నారు.

ఖానాపురం మండలం రంగాపురం గ్రామ జూనియర్ పంచాయతీ కార్యదర్శి బైరి సోని ఇటీ వల ఆత్మహత్య చేసుకుంది. కాగా, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సోమవారం పట్టణంలో నిర్వహించిన దశదినకర్మకు హాజరై సోని చిత్రపటం వద్ద నివాళు లర్పించారు. బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకట్‌నారాయణగౌడ్, నాయకులు కిషన్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండలంలోని కోనాపురం గ్రామా నికి చెందిన మురారి కమలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా సోమవారం మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి క్వింటా బియ్యం అందించారు. కార్య క్రమంలో కల్లెపు రాజశేఖర్, ఉప సర్పంచ్ మండల నర్సింహరాములు, సొసైటీ డైరెక్టర్ ఎడ్ల మంజుల, నారాయణరెడ్డి, వార్డు సభ్యులు కల్లెపు శ్రీదేవి, హరికృష్ణ, దేవేందర్‌రెడ్డి, లింగమూర్తి, పురం మల్లయ్య, రాజశేఖర్, బ్రహ్మయ్య, కీసరి రమేష్, గడ్డం లింగయ్య తదితరులు ఉన్నారు.

## కుటీర పరిశ్రమలకు ప్రోత్సాహం

చెన్నారావుపేట : ఆహార అనుబంధ కుటీర పరిశ్రమల కోసం మహిళా సంఘాల ఆధ్వర్యంలో ప్రోత్సాహం అందించడం జరుగుతుందని ఏపీఎం ఈశ్వర్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆహార అనుబంధ పరిశ్రమల కోసం స్థాపించే యంత్ర పరికరాలపై, షెడ్డు నిర్మాణానికి 35 శాతం చొప్పున సబ్సిడీ పీఎం ఎఫ్ పథకం ద్వారా లబ్ధిదారులు పొందవచ్చ న్నారు. యంత్ర పరికరాల మొత్తంలో 35 శాతానికి మించకుండా షెడ్డు నిర్మాణానికి రుణం అందుతుం దని ఆయన అన్నారు. మహిళా సంఘాల వారు బ్యాంకు ద్వారా పొందే రుణానికి సులభ వాయి దాల పద్ధతిలో చెల్లించాల్సి ఉంటుందన్నారు. లబ్ధిదారులకు ఉచితంగా డీపీఆర్‌లు చేయడం జరు గుతుందన్నారు. ఆధార్‌కార్డు , ఆహార నాణ్యత సర్టిఫికెట్, గ్రామ పంచాయతీ నుంచి ట్రేడ్ లైసెన్స్ ఉండాలన్నారు. ఆసక్తి ఉన్న వారు ఆహార అనుబం ధ సంస్థల ఏర్పాటుకు ముందుకు రావాలన్నారు. అలాగే సిబిల్ స్కోరు కలిగి ఉండాలని తెలిపారు. మహిళా సంఘాలలో బకాయిలు ఉండకూడద న్నారు. డీపీఆర్ దరఖాస్తులను సీసీలకు లేదా మం డల సమాఖ్య కార్యాలయంలో అందించాలన్నారు. ఉచితంగా డీపీఆర్ చేస్తూ బ్యాంక్ అప్రూవల్ ఇప్పిం చడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 24న మండల సమాఖ్య కార్యాలయానికి రావాలన్నారు.

## అజాగ్రత్తతో పొంచి ఉన్న ప్రమాదం



పంట వ్యర్థాలు అంటుకొని వ్యాపిస్తున్న పొగ (ఫైల్)

**పంట వ్యర్థాలకు నిప్పుతో ఆందోళన**

నెక్కొండ : రైతుల అజాగ్రత్తతో వేసవిలో మంటలు అంటుకుని పెనుప్రమాదాలు సంభవిస్తున్నాయని వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేన్లు, చెట్లతో సాహవాసం చేస్తూ.. నిత్యం కాలం గడిపే రైతులు వేసవిలో దుక్కులకు సిద్ధపడుతుంటారు. ఈ క్రమంలో చేను లో ఉన్న పంటకు చెత్తా, చెదారాన్ని(పంట వ్యర్థా లు) తొలిగించేందకు మంటలు పెడుతుంటారు. రైతుల తప్పిదాలతో పర్యావరణం దెబ్బ తినడం తోపాటు కొన్ని ఏళ్లగా పెంచుకున్న భారీ వృక్షాలు అగ్నికి ఆహుతి కాకతప్పడం లేదు. ఇలాంటి సంఘ టనలు పునరావృతం కావడంతో కోట్లాది రూపాయ లు ఖర్చు చేసి ప్రభుత్వం చేపట్టిన హరితహారానికి తూట్లు పొడిచినట్లు అవుతుందని పలువురు ఆం దోళన చెందుతున్నారు. మండలంలోని అప్పల్‌రావు పేట ప్రధాన రహదారి వెంట ఉన్న పెద్ద చెట్లు ఓ రైతు అజాగ్రత్తతో మంటల్లో కాలిపోయాయని వన ప్రేమికులు తెలిపారు. ఈ వ్యర్థాలను కాల్చే క్రమం లోనూ రైతులు అగ్ని ప్రమాదాలకు గురవుతారని అన్నారు. ఇటీవల గొల్లపల్లి గ్రామంలో ప్రమాదవ శాత్తుగానో, పక్క రైతులు వ్యర్థాలను కాల్చడంతోనో ఇతర రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వచ్చింది. అందరికి ఆదర్శంగా నిలిచే రైతన్నలు మరోమారు ఇలాంటి సంఘటనలు జరుగకుండా చూసు కోవాలని పలువురు కోరుతున్నారు.



మంటలను ఆర్పుతున్న రైతులు (ఫైల్)

### మీసేవ కేంద్రాల వద్ద బారులు

రాయపర్తి : ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన గృహలక్ష్మి పథకం కోసం మండలంలోని ఆయా గ్రామాల జనాలు మీసేవ కేంద్రాలకు పరుగులు తీస్తున్నారు. సొంత స్థలం ఉన్న ప్రతీ ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం రూ.3లక్షల ఆర్థికసాయం అందజేయనున్నట్లు పేపర్ ప్రకటనలు చూసిన గ్రామస్తులు మీసేవ కేం ద్రాలకు వచ్చి దరఖాస్తులు చేస్తున్నారు.

### గీతకార్మికుడికి గాయాలు



చికిత్సపొందుతున్న సత్తయ్య

రాయపర్తి : మండలం లోని పెర్కవేడు గ్రామా నికి చెందిన గీతకారి ్మకుడు కోలుకొండ సత్తయ్య సోమవారం ఉదయం కల్లు గీసేం దుకు తాటిచెట్టు ఎక్కాడు. ఈక్రమంలో ప్రమాదవ శాత్తు కాలుజారి కిందపడడంతో తీవ్రగాయాల య్యాయి. గమనించిన గ్రామస్తులు సత్తయ్యను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

### పట్టుదలతో చదవాలి

రాయపర్తి : విద్యార్థులు పట్టుదలతో చదివి పదోత రగతి సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని జీవశాస్త్ర ఉపాధ్యాయుడు రావుల భాస్కర్‌రావు కోరారు. సోమవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు కొంత మంది సైన్స్‌లో ఫెయిల్ కాగా వారికోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిరాశకు లోను కావొద్దని పట్టుదలతో చదవాలని విద్యార్థులకు బోధిస్తున్నట్లు తెలిపారు.

### కలెక్టర్‌కు వినతి

దుగ్గొండి : మండలంలోని మల్లంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ విద్యా ఏర్పాటు చేయాలని ఏబీఎస్‌ఎఫ్ జిల్లా కార్య దర్శి బొట్ల నరేష్ సోమవారం కలెక్టర్‌కు వినతిప త్రం అందించారు. కేజీబీవీలో ఇంటర్ లేకపోవడం వల్ల బాలికలు హనుమకొండకు వెళ్లాల్సి వస్తోం దని, ఉమ్మడి వరంగల్ జిల్లాలో 10 కేజీబీవీలను అప్‌గ్రేడ్ చేస్తున్నారని వాటితో పాటే మల్లంపల్లి కేజీబీవీని అప్‌గ్రేడ్ చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

## చల్లంగా చూడు పరమేశ్వరా..

- నేటినుంచి ఆలయంలో ఉత్సవాలు
- 25న స్వామి వారి కల్యాణం



నల్లబెల్లి: శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం

నల్లబెల్లి : మండలకేంద్రంలో శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన మహో త్సవాలు నేటి(మంగళవారం) నుంచి వైభవంగా సాగనున్నాయి. తాటిపెల్లి శశిరేఖ-వెంకటయ్య దం పతుల జ్ఞాపకార్థం వారి కుమారులు నిర్మించిన శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయం భక్తులకు ఆధ్యా త్మికత, ఆహ్లాదాన్ని పంచనుంది. ఈ మేరకు ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు పూర్తి చేశారు. వేలాది మంది భక్తులు తరలిరానుండడంతో ఆలయ ప్రాం గణంలో చలువ పందిళ్లు వేశారు.

**నేటినుంచి ఉత్సవాలు..**

శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 23నుంచి 25వ తేదీ వరకు విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. 23న ఉదయం 8గంటలకు విగ్రహాల ఊరేగింపు, 24న ఉదయం 8గంటలకు గణపతి పూజ, 11గంటలకు మహిళలచే సామూహిక కుంకుమార్చన, రుద్ర మహాయాగము, 25న ఉదయం 4.35 గంటలకు విగ్రహ ప్రతిష్ఠ, గణపతి పూజ, 8గంటలకు ధ్వజస్తం భ ప్రతిష్ఠ కర్మణ, 11గంటలకు స్వామి వారి కల్యాణ మహోత్సవ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దంప తులతో పాటు హంపి కర్ణాటక పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య విద్యారణ్య భారతీ మహాస్వామి ముఖ్యఅతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఈ వేడుకలకు వేలాది మం ది భక్తులు వచ్చే అవకాశం ఉంది. విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవాల్లో భక్తులు అధిక సం ఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సర్పంచ్ నానబోయిన రాజారాం తెలిపారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ భూదాత తాటిపెల్లి రవీందర్, ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు గందె శ్రీనివాస్ గుప్తా, మండల అధ్యక్షుడు పురాం భద్రినాథ్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నాగెల్లి శ్రీనివాస్, నాయకులు వైనాల వీరస్వామి, పడాల మురళీ, బొద్దుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

### విగ్రహ ప్రతిష్ఠ ప్రారంభం



సంగెం : మండలంలోని ఎల్గూర్‌రంగంపేట చెరువు సమీపంలో శివాలయ పునర్నిర్మాణ యంత్ర విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం ఘనంగా ప్రారంభమైంది. సోమవారం విగ్రహాల ఊరే గింపు, గణపతి పూజ నిర్వహించారు. భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 'ఎమ్మెల్యే 'గాదరి' క్షమాపణ చెప్పాలి'

గీసుకొండ : దళితబంధు పథకం విషయంలో మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని వెంటనే క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేదాసి మోహన్, జిల్లా అధ్యక్షుడు నమిండ్ల చిన్నస్వామి డిమాండ్ చేశారు. సోమవారం గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ఎఫ్‌సీఐ గోదాముల వద్ద సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లా డారు. జిల్లా ఉపాధ్యక్షుడు చింత జోసెఫ్, అధికార ప్రతినిధి కొమ్ముల భిక్షపతి, ప్రధాన కార్యదర్శి కొం గర స్వామి పాల్గొన్నారు.

### ధ్వజస్తంభ ప్రతిష్ఠకు ఏర్పాట్లు

రాయపర్తి : మండలంలోని మైలారం గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ధ్వజస్తంభ మహాప్రతిష్ఠకు సోమవారం కమిటీలను ఏర్పాటు చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈనెల 26నుంచి 31వరకు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆహ్వాన కమిటీ, పర్యవేక్షణ, ఫుడ్, ఆలయ అలంకరణ, తాగునీరు, సౌండ్‌స్టేజీ నిర్వహ ణ తదితర కమిటీలను ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, సర్పంచ్ లేతాకుల సుమతియాదవ రెడ్డి, ఎంపీటీసీ గాడిపెల్లి వెంకన్న, ఉపసర్పంచ్ బాద సారయ్య తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కమిటీ సభ్యులు

## యువత క్రీడల్లో రాణించాలి

ఖానాపురం : గ్రామీణ ప్రాంత యువతీ, యువకు లు క్రీడల్లో రాణించాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు అన్నారు. ఈ మేరకు మండలంలో నిర్వ హించిన సీఎం కప్ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారు లు జిల్లా స్థాయిలో నిర్వహించే క్రీడలకు సోమ వారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయి నుంచి రాష్ట్రస్థాయి క్రీడ లకు ఎంపికై మండలానికి మంచి గుర్తింపు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుమ ఐవాణి, జేపీఎస్ బాలు పాల్గొన్నారు.

రాయపర్తి : మండలస్థాయిలో నిర్వహించిన సీఎం కేసీఆర్ కప్-2023 క్రీడల్లో ప్రతిభ కనబర్చి జిల్లాస్థా యికి ఎంపికైన క్రీడాకారులు సోమవారం మండలం నుంచి ప్రత్యేక బస్సులో తరలివెళ్లారు. ఈ సంద ర్భంగా స్థానిక ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ క్రీడలలో రాణించినవారు ఉన్నతస్థానాలకు చేరుకునే అవకాశం ఉందని ఎం పికైన క్రీడాకారులు మరింత నైపుణ్యాన్ని పెంపొం దించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రెంటాల గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వరంగల్‌కు వెళ్తున్న క్రీడాకారులు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



దుగ్గొండి: 1999-2000 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు



నర్సంపేట: ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

దుగ్గొండి : మండలంలోని వెంకటాపురం సాహితీ విద్యాలయంలో 1999-2000 విద్యాసంవత్సరంలో పదోతరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు సోమ వారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనం తరం వారు చదువుకున్న చిన్ననాటి తీపి గుర్తులను నెమరవేసుకున్నారు. అలాగే పూర్వ గురువులను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. కార్య క్రమంలో హింగే గీత, భుజంగరావు, ఇంగోళి రాజే శ్వర్‌రావు, శ్రీనివాసరెడ్డి, అమరేందర్‌రెడ్డి, ఇంద్ర సేనారెడ్డి, సుదర్శన్, రాములు, అచ్చయ్య, బాపూ రావు, పూర్వ విద్యార్థులు సంతోషిమాత, ఇంద్ర సేన, యుగందర్, రాజేందర్, చంద్రమోహన్, రమ ణాచారి పాల్గొన్నారు.

**నర్సంపేటలో..**

నర్సంపేట : పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకం డరీ పాఠశాల మోడల్ స్కూల్‌లో 2004-05 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. పాఠశాలలో చదివిన పాత జ్ఞాప కాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులకు షీల్డ్‌లను అందించి శాలువాలతో సత్కరించారు. ప్రధానోపాధ్యాయురాలు ఫోరెన్స్, గూడూరు సం దీప్, సంగెపు రామకృష్ణ, రామగిరి హరీష్, మోడెం రాజేందర్, జన్ను అనిల్, కటారి మధు, శరణ్య, మానస, శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

### పోలీస్ కళాజాతా



ప్రదర్శన నిర్వహిస్తున్న పోలీసు కళా బృందం

పర్వతగిరి : మండలంలోని వడ్లకొండ గ్రామంలో సోమ వారం రాత్రి సైబర్ నేరాలపై జాగృతి పోలీసుల కళా బృందం నాటిక ప్రద ర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమా దాలు, డయల్-100, గుట్కా, గంజాయి, సీసీ కెమెరాల ఉపయోగాలు, మూఢ నమ్మకాలు, చెడు వ్యస నాలకు బానిసలు కావొద్దని తదితర సామాజిక అంశాలపై పాటల ద్వారా జాగృ తి పోలీస్ కళా బృందం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, ఎస్సై దేవేందర్, సర్పంచ్ ఆమడగాని రాజుయాదవ్, మాజీ ఎంపీపీ వల్లందాస్ రంగయ్య, వల్లందాస్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.